REGDNo 45
M 3813

ఏడిపత్రిక ౧-౬-౦

దయచేయండి!
మీకుటుంబ అవసరముల
కన్నిటికీ—
ఆదర్శ కేంద్రము
ఆనంద భాండార్
సుల్తాను బజారు
మార్కెటువద్ద
హైదారాబాదు దక్కన్
ప్రొప్రైటర్
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు

గోలకొండపత్రిక

ప్రతియింట్ల నుండదగిన
గ్రంథములు
తారణసంవత్సర ప్రచురణములు
త్వరలో వెలువడనున్నవి
360 పేజీల పుస్తకములకు
సంవత్సరమునకు
రు 3-8-0 మాత్రమే,
వైదికధర్మ గ్రంథమండలి
సుల్తానుబజారు మార్కెటువద్ద
హైదారాబాదు దక్కన్
ప్రకాశకులు
మం. వేంకటేశ్వరరావు

102922

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ... హైదారాబాదు దక్కన్ తా. క. ౧౮౬౫ తారణ సం. పుష్య బ. ౧౨ (...) గురువారము ... సంచిక ౬...

జనగామ తాలూకా ప్రజల కష్టములు

1942 Jan

ఆంధ్రమహాసభాధ్యక్షులగు రావి. నారాయణరెడ్డిగారి ప్రకటన

నేను బహదుర్ ... నల్లగొండ జిల్లా జనగామ తాలూకాయందలి ౧౨ గ్రామముల పర్యటన చేసి ప్రజలతో ప్రత్యక్షముగా పరిస్థితులన్నియు తెలిసికొన్నాను. జనగామ తాలూకాలో కొందరు దేశ్ముఖులు ... గ్రామాలకు చెందిన అన్ని వర్గముల ప్రజలను ... నాకాశ్చర్యము కలుగజేసినది. నేడుకూడ ఇట్టివి జరుగుచుండుట జూచి నేనే ... ప్రజలకు ప్రభుత్వమునకు జనగామతాలూకా ప్రజల నికృష్ట పరిస్థితులు తెల్పి వాటిని తొలగించ పూనునట్లు చేయుట నా విధియని తలుస్తూ నేను స్వయముగా సంగ్రహించిన విషయాల వివరిస్తున్నాను.

హరిజనులు, ... మాలీ చాకలి మొదలగు పనివాండ్లనుండి వెట్టిచాకిరి వారికి ...

యొద్ద ప్రోగగు ఏరువుకంతా ఉచితంగానో లేక ఏ స్వల్పవెలకో నిర్బంధముగా తీసుక వెళ్తారు. గ్రామమునందలి మేకలు గొర్లు మందలన్నియు నిర్బంధంగా వీరి భూముల యందే ఏరువు చేయాలి. చెర్లు కుంటలలోని సీడు మొకలు వీరి పొలాలకు పోవాలె ... భూములలో రైతులు పశువులను మేపుకొనుటకు ... ప్రత్యేకించుకొంటారు. గొల్ల వాండ్లనుండి వందలకొలది గొర్లు ఉచితముగా పండుగ సందర్భములయందు వివాహ సందర్భములయందు ఉచితంగా ...కొంటారు.

విసూన్నూరు రామచంద్రారెడ్డిగారు వారి బంధువులుకొన్ని గ్రామాలయందు ధాన్యము నందు స్వేచ్ఛముగా వ్యాపారము సాగనివ్వరు ... గ్రామమునందు ఏరును ధాన్యమునందు వ్యాపారము చే...

సంక్రాంతి పండుగ యగుటచేత సోమవారం పత్రిక వెలువడదు.

(గో. ప.)

పూర్వపన్నులు విచిత్రమైన నిర్బంధ పద్ధతుల నవలంబించి చేయబడినవి. సేల్సు టాక్సులకు డబ్బు నిర్బంధంగా వసూలు చేయబడినవి ప్రభుత్వముద్దేశము గాదు ఆంధ్రమహాసభ గావించిన ఆందోళన ఫలితంగా మొత్తములోని అత్యధికభాగము తిరిగి ఇచ్చివేయవలెనని వచ్చినవి. ఇంకా కొంతడబ్బు రైతులకు ముట్టవలసియే యున్నదని రైతులు చెప్పినారు.

ఆంధ్రమహాసభ నేను గమనిక ... సేల్సు టాక్సులకు డబ్బు చెల్లించుటకు రైతులలో తీవ్రముగ ప్రచారము చేయుచున్నది. రైతులు తమకిష్టము లేకుండ చెల్లించుచున్నారు.

దేశీయులకు ఈ అక్రమమైన విధానము ... వివరములు ... ఇట్టివి ఇంకా ఎన్నో ఉన్నవి ...

యుద్ధవార్తలు

రష్యావారు పోలెండులో ... చున్నారు. ఆయాటం ఇంగ్లీషు అమెరికాలు ... భిన్నంగా ఉన్నది. పోలెండు ... పోల్ ప్రభుత్వం ... నుండి ఆదర్శుడనే ... తరిమి పోలెండు దేశాన్ని ఆక్రమించుకొని ... తర్వాత పోలెండులో ... భాగం నాదే అంటున్నది. దాన్ని ... పరిపూర్ణ ప్రభుత్వం ... నేను అంగీకరించినా అని అంటున్నాడు. దాన్ని ఇంగ్లీషు అమెరికావారు అంగీకరించలేరు. ఇది మనస్తాపాలకు హేతువగుచున్నది.

గ్రీసు దేశములో రాజ్యప్రతినిధి ఏర్పాటైనాడు ... పార్టీవారు ... వదలి పర్వతాలకు వెళ్లిపోయినారు. ఇప్పుడు ఇంగ్లీషు సైన్యము ... గ్రీసు ప్రభుత్వం గ్రీసులో అన్ని వర్గాలవారు తనకు కోరితే ... గ్రీసుకు రాజునా పోనని ప్రకటించినాడు.

చిరుతపులి భయము

లక్ష్మీపురము ౧ ఇవ్వందిదార్

లక్ష్మీపుర గ్రామము సిరిసిల్లకు ఆరుమైళ్ళ దూరమునగలదు. ఈ గ్రామమునకు చేరువ పెద్ద గుట్టలుగలవు. ఈ గుట్టగుహలలో ... అడవి మృగములు గలవు. తోడేళ్లవల్ల గొల్లలకే నష్టము కాని చిరుతపులివల్ల రైతులకు గొల్లలకు చాల నష్టము కలుగుచున్నది. దొడ్లలో దూరి ఒక చిరుత పశువులను లాగుకొని పోవుచున్నది. ... పోయిన పశువు కృష్ణార్పణమస్తు. ఒకవారము లోనే మూడు పశువులను చంపితినివేసింది. నేను గోలకొండ పత్రిక ద్వారా ... ప్రభుత్వమువారికి తెలిపియుంటిని. ... ప్రభుత్వోద్యోగులు వచ్చినచో అన్ని విధముల సహాయము చేయగలను. ఈ పులిని చంపకున్న ఈ విపరీతం హెచ్చు ధరలకాలమందు ... పశువులు నష్టమైన రైతుగోలకోసం ఈ పులి ... గ్రామాలు ... పశువులనిర్యానీ ఆరగించు చుండును.

వెట్టి చాకిరి

సిరిసిల్లా తాలూకా ... మితిమీరిన వెట్టి చాకిరి హరిజనులను పీడించుచున్నది. ఉపహారముకు మా గ్రామమే తీసుకొనండి ... గ్రామాధికారులకు వెట్టి సాగిలి ...

ఎన్. భూపతిరెడ్డి

గోలకొండ పత్రిక

తారణ సం॥ పుష్య బ॥ ౧౨ గురువారము

ఆంధ్ర సారస్వత పరిషత్తు

నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తుయొక్క ద్వితీయమహాసభ అనుకొన్న దానికన్న చాల ఎక్కువగా విజయవంతముగా జరిగినదని అందరున్నూ అభిప్రాయపడినారు. విజ్ఞానములోను భాషాభిమానములోను తెలంగాణ ఆంధ్రులు చాల వెనుకబడియున్నందున ఇట్టిసభల అవసరము చాలాకలదు. మన తెలుగుభాష చాలా అధ్వాన్నమై పోయినది. కొత్తగా బ్రిటిషిండియా నుండి వచ్చు ఆంధ్రులు మన భోయీలతో హరిజనులతో మాట్లాడినప్పుడు ఇదేదో ఆంధ్రేతరభాషయని భ్రమపడు స్థితికివచ్చినది. మన శిష్టులైన పైతరగతివారు అనగా రెడ్లు, గోలకొండ వ్యాపారుల వంటివారు మాట్లాడితే అందు సగము ఉర్దూ ఫార్సీ అరబీ పదాలుండును. మిగిలిన తెనుగులోని ఏస మొరటుగా ఉండును. ఈ అవలక్షణాలను క్రమముగా తొలగించవలెనన్న ఇట్టి సారస్వత పరిషత్తు అవసరమే.

తెలంగాణాలో చక్కగా తెనుగు వ్యాసాలు వ్రాయువారు కొద్దిపాటివారుగ కనబడుచున్నారు. ఎక్కువగా రచయితలుండవచ్చునుకాని వారు మన కు గోచరమగుటలేదు. పరిషత్తుయొక్క ద్వితీయ మహాసభలో ౬౦ మందివరకు కవులు పద్యాలుచదివిరి. ఇంకాకొందరు కవులు చదువలేదు. దాన్నిబట్టి కవులకు కొదువలేదనిపించుచున్నది. ఆంధ్రులది కవులజాతి. కాని వచనములో మంచి శైలిలోవివిధవిజ్ఞాన విషయభరితములగు వ్యాసములు వ్రాయువారే తక్కువగా కనబడుతున్నారు. అట్టివారిని పురికొల్పి విరివిగా వచన రచనలను చేయువారిని సిద్ధము చేయుట యీమహాసభయొక్క మరొక ప్రయోజనము.

పరిషత్తువారు పరీక్షల నేర్పాటు చేసినారు. అందు పాల్గొన్నవారి సంఖ్యనుచూచిన ఉత్సాహ జనకముగా ఉన్నది. పరిషత్తువారు కేవలం పరీక్షలను జరుపుటతో తృప్తిపడక గ్రంథాలను వ్రాయించి ప్రకటించుచున్నారు. ఇది చాలాగొప్పవిషయము. జనసామాన్యానికి ఉపకరించు వాఙ్మయము లోపించియున్నది. అందుచేత ఇట్టి పరిషత్తుల అవసరముచాలాకలదు. పరిషత్తువారు సైన్సుశాఖా సభను, చరిత్రశాఖాసభను కావించినది ముఖ్యముగా గమనింపదగినది. ఏయితర శాఖాసభల నెగురగొట్టినను ఈశాఖాసభల రెండింటిని మాత్రము ముందుజరుగు పరిషన్మహాసభలలో కూడా జరుపుచుండగలరని సూచించుచున్నాము.

ఈ సారస్వత పరిషత్తునకు ఒక నియమావళిని సభ్యులంతె కలిసి నిర్ణయించినారు, అది యింతలో ప్రకటింపబడును. ఈ నియమావళినిబట్టి ఈపరిషత్తు సార్వజననమైనది. ఇది ఎవ్వరి సొంతఆస్తి కాదు, ఇది తెలంగాణవాసులు అందరిఆస్తి. కావున దీనిని నిత్యాభివృద్ధితో సాగించుట వారి కర్తవ్యమైయుండును. ఈపరిషత్తునకు రాజకీయాలేవియు లేవని స్పష్టముచేసినారు. అందుచేత ఇందు సర్కారీ ఉద్యోగులు కూడ నిర్భయముగా పాల్గొనవచ్చును

పాల్గొన్నవారు రాజకీయాలతో సంబంధమున్నా ఇందు పాల్గొనునప్పుడు వారు రాజకీయాల చర్చచేయుటకు వీలుండదు. ఈపరిషత్తులో చేరిన సభ్యులు ఒక కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొన్నారు. దీన్నిబట్టి ఈపరిషత్తు ఒక ప్రైవేటుసంస్థ కాదని సువిదితమగుచున్నది. ఇట్టి దీనికి ప్రభుత్వమువారు కూడా ఉదారముగా ద్రవ్యసహాయము చేయవలెను. దీనికి ద్రవ్యసహాయము చేయుటవల్ల ప్రభుత్వమువారు తెలంగాణా ఆంధ్రులను సంతోషపెట్టినవారగుదురు. ఉర్దూభాషనుపోషించినట్లుగా తెనుగునుకూడా ప్రభుత్వమువారు పోషించినవారగుదురు.

పరిషత్తువారు చేయవలసినకార్యము చాలాకలదు. ఈపరిషత్తును విజయవంతముగా సాగించవలెననిన తమకాలమును కొంత వినియోగించి సేవచేయు యువకులు కావలెను. అట్టి యుత్సాహవంతులగు యువకులు స్వయముగా పరిషత్తు కార్యకర్తలతో కలిసి మాసేవ మీకు అవసరమగుచో సిద్ధముగా ఉన్నాము అని తెలుపుకొందురని కోరుచున్నాము. ముఖ్యముగా హైద్రాబాదు నగరములో అట్టి యుత్సాహవంతులగు ఆంధ్రుల అవసరము చాలాకలదు. ఎందుకనగా కార్యాలయము నగరములో ఏర్పాటుచేసినారు. వెంటనే పైన సూచించినరీతిగా యువకులు తోడ్పడుటకై ముందుకువత్తురని మేము మరల మరల నివేదిస్తున్నాము

వరంగల్‌లో సభను ఏర్పాటుచేసిన ఆహ్వానసంఘమువారిని అభినందిస్తున్నాము. ఒక్క లోపముకూడా పనిబట్టి వెదకిచూపింతమన్న చూపించుటకు వీలులేకుండునట్లుగా తమ విధిని నెరవేర్చిన ఆహ్వాన సభానేతలను మేము అభినందిస్తున్నాము. ఆంధ్ర సారస్వత పరిషత్తునకు నిత్యాభివృద్ధిని అఖండజయమును కోరుతున్నాము.

ఆర్య సమాజము కృష్ణ గంజ్

౧౬ వ వార్షికోత్సవము

---

౧౧ ౧౨ జనవరి ౧౯౪౫,గురు, శుక్రవారములందు సాయంకాలము ౬ ఘంటలకుండి కృష్ణగంజులో జరుగును. శ్రీ స్వామి సత్యదేవుజీ శ్రీ పం॥ పూర్ణచంద్రజీ శ్రీ పం॥ వినాయకరావుజీ విద్యాలంకార్ శ్రీ పం॥ నరేంద్రజీ యొక్క ఉపన్యాసములు మరియు శ్రీ పం॥ దేశ రాజు మరియు శ్రీ పం॥ మున్నాలాల్ మిశ్ర గారి భజన జరుగును.

(మహారాజాగంజ్ హైద్రాబాద్)

శ్రీమత్ దయానంద విద్యాలయము యొక్క పంచమవార్షికోత్సవము నిత్యము సంస్కృత పరీక్షను ఆర్యసమాజ్ పరిషత్ ఢిల్లీ హిందీపరీక్షల యొక్క సంబంధము నిర్వహించుచున్నారు. ఇందులో శ్రీ మాడ పండిత రాజారామ్ శాస్త్రి వ్యాకరణాచార్యులవారు ఆచార్యపదవి స్వీకరించి యున్నారు శ్రీవారుకును ఆమాత్యకళనుచు ధర్మసేవ వ్రతము వ్యయపడ్డు చూ పరీక్షల్యము ఉపయోగించుటకు మొదలు నుండి టలవరకు ఆమూల్యకీర్తిని తెలుపగొచున్నారు,

---

ఆంధ్రమహాసభ పునరుద్ధరణ!

ఆంధ్రమహాసభను పునర్నిర్మించుటకు సన్నద్ధులై మహాసభ చేయుటకు శ్రీసిన నాగా పార్టీవారి నిర్ణయము ప్రకటింపబడ్డది. ఈ నిర్ణయము సమంజసమా? సముచితమా, అవసరమా? అనునది ప్రధాన సమస్యయైనది. ఆంధ్రుల సర్వతో ముఖాభివృద్ధికై రెండు దశాబ్దములనుండి పనిచేయుచుండిన సంస్థను చీలికలు కలిగి తిరిగి మహాసభను పునర్నిర్మించు పరిస్థితి ఏర్పడుట అరిష్టదాయకమని భావించువారు అనేకులు బయలుదేరవచ్చును. పీరి ఈలాంటి సదుద్దేశాన్ని గౌరవించవచ్చును, కాని ఏ ప్రజాసంస్థలైనను ఏ ప్రభుత్వకూటములైనను తమ ఆశయాలను విడనాడి అన్య ఆశయాలకై ఉపయోగ పడచటమునో అట్లను సాధ్యపడితే వాటిని సంస్కరించుట లేదా వాటి స్థానేవరే వాటిని నెలకొల్పుట సమంజసమే. సముచితము కూడాను. అత్యవసరముకూడా

ఆంధ్రమహాసభను వరుసగా మూడుసంవత్సరములనుండి అంధకమ్యూనిస్టులు తమపార్టీ నంస్థగా మార్చుటకు తమకు దొరికిన అవకాశాలన్నిటిని దుర్వినియోగ పరచుకొనుచున్నారు వారు తమ ఈ ఉద్దేశములలో సఫలమనోరథులైనారు.కూడా వారు అవలంబించిన విపరీత చర్య అను బట్టియే (౧౧)వ మహాసభకు కొందరోజులు ముందు వారిలో హృదయపరివర్తనము తెచ్చి,ఉద్దేశముతో జాతీయపతకము అటుస్థవిధాన వందేమాతరాన్ని దేశీయులకు అందజేసెను. దీనిని కమ్యూనిస్టులు ఊతగా తీసుకొని ప్రజాస్వామ్యము కర్షకకార్మిక కష్టజీవులు అభివృద్ధి మార్గోన్ముఖ పద్ధతులపై మహాసభ నడిపించుచున్నామను నినాదములను లేవనెత్తి ఇదివరకు ఎన్నడూ లేని చైతన్యశక్తి ఆంధ్రమహాసభలో వచ్చినదనియు తమ కమ్యూనిస్టుపార్టీ ప్రభావశక్తిగా గుర్తింపబడుచున్నదనియు, ఎలుగెత్తి దేశీయులను నమ్మపెట్టుచున్నారు.

వీరి ప్రజాస్వామ్య నినాదాలు కష్టజీవులు కార్మికుల కర్షకులభివృద్ధికై అవలంబించిన పద్ధతులు ఎంతవరకు ప్రజాస్వామ్య సూత్రములకు అనుగుణ్యముగా ఉన్నవి. కమకొందాము.ఏప్రదేశాలలో వీరి సంఖ్య అధికంగా ఉన్నదో ఆయా ప్రదేశాలలో భూస్వాములకు వారి కవుల్దారులకు పెద్దపెత్తున ఆందోళన కలిగించినమాట యథార్థము న్యాయ సమ్మతమైన హక్కులను సాధించుటలో చట్టబద్ధమైన ఆందోళన కల్గించితే ఆక్షేపణ ఎవ్వరికిని ఉండదు, కాని చట్టబద్ధమైన శాంతియుతమైన ఆందోళనపైన వీరికి విశ్వాసముండెనా భూస్వాములను జమీందార్లను లొంగదీయుటకు కవుల్దారను సమీకరించి తిరుగుబాటు దొరతన్య పద్ధతుల ప్రకారం భూములను స్వాధీన పరచుకొనవచ్చునని భ్రమ కల్పించి ఆరాజక పద్ధతులతో పోరాటము లేవదీసినారు ఆంతే కాదు కొన్నికొన్ని ప్రదేశాలలో వీరి ప్రముఖనాయకులు నిలిచి సాయుధులైన (కర్రలు వడిసేలలు బండ్లగాతలు) రైతులను జట్లుజట్లుగా తీసికొని చేలకోతలు చేయించి భూములను స్వాధీనపరచుకొన్నారన్న ఉదంతములు లేకపోలేదు. కాని వ్యాజ్యాలు నడుచుచున్నందున వివరాలు తెలుపుట అనుచితము. వీరి ఈ ఉద్యమము ప్రజాస్వామ్య సూత్రములకు అనుగుణ్యమైన ఉద్యమము అనవలెనా? లేక కవుల్దార్ల హక్కుల రక్షణకై ఆంధ్రమహాసభ చేసిన తీర్మానముల ఆచరణ యని తెలుపవలెనా?

మహాత్ముడు మనకు పాతిక సంవత్సరాలనుండి బోధించుచున్న సత్యాహింసలపైన విశ్వాసము లేకపోయినను సమాజముయొక్క ఆర్థిక రాజకీయవ్యవస్థను అరాజకపు పద్ధతులపైనకూడా మార్చుకొనుటకు ప్రజానీకానికే హక్కు వుందని వాదించినను కవుల్దార్ల హక్కుల రక్షణలో సాయుధులై జట్లుజట్లుగా వెళ్ళి భూస్వాములనుండి భూములను స్వాధీన పరచుకొనవచ్చునని ఏఆంధ్రమహాసభ ఎప్పుడు నిర్ణయించినది ఎవ్వరోకొందరు వ్యక్తులు లేక పార్టీ మూర్ఖులుగా తయ్యారు అయి, ఏమీ తెలియని బీదలను రెచ్చగొట్టి ఆరాజకపుచట్టవిరుద్ధచర్యలకు దించుట ప్రజాసామ్యము కాదు. అత్యంత దౌర్జన్యపద్ధతులను అవలంబించుచు వాములు ధనులతో అమాయకపు ప్రజలను సమీకరించే పార్టీ ప్రజాసామ్య పక్షం కాదా అది. రాజకీయంగా గాని ఆర్థికంగా గానితమతోఏకీభవించని వారినందరిని అణచివేయు అరాచకపుచర్యలు ప్రజాస్వామ్యములు కావు. ప్రజల సమ్మతితో నిమిత్తంలేకుండా పక్షొకటలు ప్రజాస్వామ్యము కాదు మానిమిక్కిలి ఇది ఫాసిస్టు పద్ధతి. ప్రజాస్వామ్యానికి ఇది వెక్కిరింత.

ప్రజాస్వామ్యము అనేక రూపములలో ఉండవచ్చునుఆర్థికరూపములో ప్రతిబింబించవచ్చును. మిలిటరీ రూపములో ఉండవచ్చును. కానిప్రజా సమ్మతి లేకుండా నిర్ణయించిన నాగరికత

చర్యలు అవలంబించే మాధ్యమం మాత్రం ప్రజాస్వామ్యమే కావాలి.

ఇటీవల రెడ్డిహాస్టలులో సమావేశమైన "స్త్రీయుంబ సంఘము" సభలో శ్రీరాజి నారాయణరెడ్డి గారు ఉపన్యసిస్తూ చీకటిరైతులుకవులు బార్లహక్కులరక్షణకై పోరుసలుపుట కమ్యూనిజమా? యనియు ... అనిపరిశీలన మొద్దుపటలనలు దేశీయులు ముఖ్యంగా రైతులలో నాగా పార్టీ వారి పైననూ,ఇతర పక్షములవారిపైనను అపోహమురథి ప్రాయంకల్పించు ప్రచారప్రవృత్తులలో ఇదివరకటి,అయితే రైతుహక్కుల విషయమైన మా అభిప్రాయములను తెలిసికొన వలెనంటే, శ్రీఆచార్య రంగాగారి ప్రశ్నల సదర్భము నమహాత్ముడు చెప్పిన సమాధానము స్పష్టపరుస్తున్నది.

భూమి న్యాయంగా రైతులదేనని కొనిలేక వారికే చెందాలనికాని మీరుఅంటున్నారు. దీనిని బట్టి కాపుసాగు చేస్తున్నభూమి మీదరయితుకు అధికారం ఉండాలని భావిస్తున్నారా? లేక అతనికి సమాజంలో నేమిప్రభుత్వము లో నేమిప్రాతినిధ్యము అధికారముండాలని భావిస్తున్నారా? యని శ్రీరంగాగారు ప్రశ్నించగా మహాత్ముడు యిచ్చిన సమాధానము ఇదిగోమనకు ప్రజాస్వామిక స్వరాజ్యంలభిస్తే అహింసా విధానము ద్వారా స్వాతంత్ర్యంప్రాప్తిస్తే రైతులన్ని విధములైన అధికారాలు అతనికిఉంటాయి రాజకీయాధికారం కూడ సంక్రమిస్తుంది ప్రభుత్వమే ధర్మకర్తృత్వముఅవలంబించ వచ్చునని ఊహిస్తూ వున్నాను. జమీందారులతో కాని,లేక మరేవర్గముతో కాని నిమిత్తంగా శత్రుత్వం తెచ్చి కొట్టాసికి నేనిష్టపడను-రైతుకు భూమిమున్ని వుండిందే వారికి రాజకీయాధికారం లేనప్పుడే శాసనోల్లంఘనం సహాయ నిరాకరణము సాగించవచ్చును ఇవి రెండు దానికో సమే నిర్దిష్టము. యింకా వారికి రాజకీయాధికారం సంక్రమించగానే వారికెలాంటి ఇబ్బందులున్నా అనిశాసన సభల ద్వారా తొలగింప బడుతాయి అలాంటి రాజకీయాధి కారంలేక పోవచ్చునని మీరు అనవచ్చును దానికి ఇలా సమాధానము చెప్పతున్నాను ప్రజలందరి ప్రయత్నాల వల్ల స్వరాజ్యంలభించితే రైతులకు సముచితస్థానం లభించితీరాలి ఎక్కువ ప్రాతినిధ్యం వారికే ఉంటుంది---శాసనసభలు సహజంగా రైతులఅధికారాలను కాపాడుతాయి ఒకవేళ ఈశాసనసభలు అధికారాలను కాపాడలేని పక్షంలో శాసనోల్లంఘనం సహాయ నిరాకరణాలనే వంతుకుమంత్రంఉండనే ఉంది---అన్యాయం పీడన ప్రజలకు జరుగకుండా ఉండాలంటే ఆవేళ మొక్కిచేయిప వ్యాపారుల క్రయోజనంలేదు అహింసా వ్యవస్థావరవల్ల లభించేశక్తివల్లనుక్రమబద్ధతా త్యాగంవల్లను ప్రజలకు రక్షణగా ఉంటుంది"

బ్రిటిషు భారతదేశంలో కానిస్వదేశసంస్థానాలలో కానికర్షక కార్మిక పెట్టుబడిదారు మీరాదారు సమస్యలు స్వరూపము వాటిపరిష్కార విధానములలో కార్యరంగా వత్యాసముండదనే తలచవలసి నాగా పార్టీ నాయకులుకూడా ఇదే దృక్పథము కలిగి యున్నారని నమ్ముతాను. మహాత్ముడు చేసిన వివరణ ప్రకారము స్వరాజ్యపనములకు బయలుదేరుటకు స్థానము సందర్భమున మన బాధ్యతాయుక ప్రభుత్వమని చెప్పుకొంటే కమ్యూనిస్టులెచ్చగొట్టిన సమస్యలకు సరియైన జవాబు కాగలవని తలచుచున్నాను-

వీరిరాజకీయదృక్పథము ఏలాటిదన్నది తెలుసుకొందాము ప్రజలచేత ఎన్నుకోబడ్డ శాసనసభకు ప్రజా ప్రాతినిధ్యము కారాలేదు ప్రస్తుతరాజ్యాంగ విధానములో జాతీయప్రభుత్వ స్థాపనలనాదము సృష్టించినారు వీరిజాతీయ ప్రభుత్వానికి ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటక మహాసభలకు ౫౦ వంతుల ఇత్తెహాదుల్ ముస్లమీన్ వారికి ౫౦ వంతుల ప్రాతినిధ్యముండాలట ఈనినాదముతో ముస్లిం ప్రజానీకానికి విశ్వాసము కుదిర్చి ప్రజాస్వామ్య ఆయుధములకు వారిని యొప్పుకొనట వీరి ఉద్దేశ్యం ఇటువంటి బాధ్యతాయుత ప్రభుత్వము కావలెంచు వాంఛను ఆటు ముస్లింవర్గానికిపూర్తిగ పూరించకున్నానని చెప్పగలరా? లేక వీరికి రపసామాన్య ముస్లింజనులలోని ఏమనా తీసికొనటకు సంసిద్ధులయినారా? మనఆంధ్ర కమ్యూనిస్టులు కోరేజాతీయ ప్రభుత్వముకొరకే ఏ దేశీయ సంస్థానాలలో కూడా ఇదివరకు నాకు తెలిసినంతవరకు తీసికొని రాలేదని తలుస్తాను ఇంక యీయుక్తి మన రాష్ట్రములోని మహారాష్ట్ర కర్ణాటక మహాసభలలో కూడా ఈవిధముగా లేదనే తెలుపవలెను.

ఆహారసమస్య సందర్భమున వీరు అవలంబిస్తున్న పద్ధతులవల్ల రాష్ట్రీయులకు ఎంతవరకు మేలు కలుగుతున్నదో తెలిసికొనవలెనంటే శ్రీ ఆచార్య రంగాగారు వెలువరించిన

తో ఉపన్యసిస్తూ తెలిపినయథార్థాలు స్పష్టపరుస్తున్నానని తలస్తాను.

"యుద్ధంసాగుతున్నంతవరకు ప్రభుత్వంత మయుద్ధ వ్యయాన్ని కామన్పృష్టించే కాగితం డబ్బుతోనరిపెట్టుకొని కావలసిన ఆహార అవసరాలను ఇతర వస్తువులను ఇతరదేశాలనుండి దిగుమతిచేయునంతవరకు వస్తువులధర ఎక్కువగానుండక తప్పదు దానిని తగ్గించుట సాధ్యముకాదు పని యుద్ధనిర్వాహకానికి యావచ్ఛక్తులను ఉపయోగిస్తూ తమతిధీయాసస్థలు పట్టణవాసులకును ఉద్యోగులకునుకరవు భత్యాలు యిప్పించుటకు విశ్వప్రయత్నాలు చేసే కమ్యూనిస్టులు నోటినుండి రక్షించేరైతులకు వ్యతిరేకంగా ధాన్యాధరమాత్రం హెచ్చరాదన్న వాదంరావడం చాలావింతగానున్నది దేశంలో ఇతర అవసరవస్తువులధర పెరిగిపోతున్నంత వరకు బ్లాకుమార్కెట్లునిర్మిరోధంగా సాగేవరకుకూలీలు అధికారుల జీతాలు ఇవ్వకున్నట్లే ఉన్నంతవరకు వీటన్నిటికిఅనుగుణ్యమైనట్లుధాన్యంధరకూడఉండాలి వీటిని నిరోధించక రైతుకు మాత్రంబాధ కలిగేటట్లు ధాన్యంధరమాత్రం తగ్గాలని కోరటం చేసేవారంతా కర్షక ద్రోహులలో చేరద్రోహులలో మొదటివారౌతారు శ్రీ ఆచార్య రంగాగారు తెలిపిన దానిలో ఏమాత్రం తీసిపోకుండా మనకమ్యూనిస్టులు వర్తించిన సంగతి దేశీయులకు సువిదితము.

రాష్ట్రీయులతో కొంతకాలమునుండి ఏర్పడిన మతసాంఘికదృష్టిచే మధ్యతరగతులవారి పలుకబడిన పడగొట్టుటకు ఉద్భవించి అనూయవల్లనో లేక రాజకీయచతురతవల్లనో ప్రస్తుతము అరాజకపు చట్టవిరుద్ధచర్యలను నిరోధించుటలో ఉపేక్షించి నంతమాత్రాన ఇదేపద్ధతినదాటుడునని తలచవీలులేదు ఆరోగ్య ప్రగతిమైన ప్రజాఉద్యమాలు అభివృద్ధికావలెనని కాంక్షించువారెవరునూ ఈపరిస్థితులతో తృప్తి పడజాలరు జమీందారీ భూస్వామి పెట్టుబడిదారుమన్నగు నిరంకుశ ఫాసిస్టవిధానాన్ని చట్టబద్ధంగా న్యాయ సమ్మతముగా శాంతియుతముగా నిరోధించుతాము కాని దీనిబదులు ఇంకొక కుకేదోవిడి గాంధ మూకాలను గ్రామాములలో చేరేగింపజేసి ఇంకొక ఫాసిస్టవిధానాన్ని ప్రోత్సహించజాలము.

ఆంధ్రమహాసభలో ఏర్పడిన పరిస్థితులను చక్కబెట్టుట అవసరమనుకొంటే ఏమి చేయాలెఅను ప్రశ్నముఖ్యమైనది దీనికి మూడు పద్ధతులున్నవి; ౧ న్యాయశాస్త్రరీత్యా ఇప్పుడు ఉద్యమ వ్యవస్థ లేకపోయినను అన్నికష్టాలు కలిసి ఎన్నికలలో పాల్గొని పునరుద్ధరణ సక్రమ పద్ధతులపైన నడిపించుట. (౨) అటుస్థవిధానమును పొడిగించుట (౩)నాగా పార్టీవారి ఆదేశాను సారము తిరిగి పునర్నిర్మించుట

అన్ని కష్టాలుకలిసి పునరుద్ధరించుట అసంభవము అసాధ్యమని (౩)సంవత్సరముల అనుభవము వల్ల రూఢిగా ఋజువుపడినది దీని కారణాలు ఇంతవరకు అనేక సార్లు వ్యక్తపరచబడినవి తిరిగి వాటిని పునశ్చరణ చేయుట అనవసరము.

అటుస్థవిధానము పొడిగించి దానికి నిర్దుష్టమైన నిర్మాణాత్మక కార్యక్రమమును నడిపించి యుండిన పరోక్షముగా ఆంధ్ర మహాసభలో పరివర్తనము వచ్చేడిది. ఈ విధానమువల్ల కొంత ఆలస్యము అయ్యేడిది.

మూడవపద్ధతి మహాసభను స్వతంత్రముగా పునర్నిర్మించుట ఇది ప్రత్యక్ష విధానము దీర్ఘకాలమువరకు లేక పరిస్థితులను విధి నియామకములకు వదలకొనుట ఉచితము కాదనుకొన్నప్పుడు వర్గ సంఘర్షణల అరాజకపు చర్యలు చట్టవిరుద్ధ కార్యక్రమము ప్రజల అభివృద్ధి నిరోధకశక్తుల ప్రతికార్యచర్యలు అరికట్టుటకు సక్రమమైన ప్రజా ఉద్యమము అవసరమనుకొన్నప్పుడు స్వతంత్రంగా మహాసభను పునర్నిర్మించుటకన్న వేరే మార్గము లేమితేను నాగా పార్టీవారి ఆదేశాను సారము దేశీయులంతా ఆంధ్ర మహాసభను పునర్నిర్మించుటలో సర్వ విధముల తోడ్పడుట అత్యవసరము

ఈ సందర్భమున నాగా పార్టీవారితో కొన్ని విస్తృతమైన సత్యాలను తెలుప వలసి వచ్చినందుకు చింతిలుచున్నాము, ౧౧వ మహాసభ తరువాత కొన్ని గ్రూపులు వ్యక్తులు మూకాలు ఆంధ్ర మహాసభ పేరున జరుపు అక్రమ చర్యలు విధ్వంసక కార్యక్రమం తప్ప ఏమీలేని వ్యవస్థను ఆంధ్ర మహాసభను తిరిగి పునః ప్రతిష్ఠించుటకు మీరుతీసుకొన్న బాధ్యత చాలాగొప్పదైనందుకు మిమ్ములను అభినందించుచున్నాము; ఆంధ్రప్రజానీకం మీనుండి అపూర్వ సాహస చర్యకు కృతజ్ఞులు కాక తప్పదు కాంగ్రెసు రంగములోకి ప్రవేశించిన నాటినుండి మీ కార్యక్రమం ఉత్తమ పూర్వకంగా ఉంది. జాతీయ శక్తులను పునరావిష్కరించ వలసిన మాట. ఏ ఉద్యమమైనను నిర్వాహకుల కార్యకర్తల నాయకుల లోడన్నతా శయముతో పాటు వారితో కార్యదీక్ష త్యాగశీలతఉన్నప్పుడే ప్రజానీకాన్ని ఆకర్షిస్తుంది. బ్రిటిషు భారత దేశములో కాంగ్రెసు ఎంతేనప్పటో స్వరాజ్యముతోనని దీయుచుండిన కాంగ్రెసు నాయకుల ౯ ఆగస్టు తరువాత కమ్యూనిస్టులతో కలిసిన అనుభవమును గుణపాఠముగా తీసికొని కాంగ్రెసును పునర్నిర్మించుటలో నవీన పద్ధతుల

సింహాద్రిబాగ్

వరంగల్

ఓరుగల్లునందు. సుమారు మూడు సంవత్సరములనుండి. నడచుచున్న సైంట్ కళాశాలయందు నిర్విఘ్నముగ ఇంతవరకు, విద్యార్థులకు. ఉత్తీర్ణము తేర్పరచి. కార్యక్రమములు అతిచురుకుగ జరుగుచుండుటకు తెలిపెదము యుండును, ప్రస్తుతము.వి ద్యార్థులకు. సంస్కృతమున బనారస్- మద్రాస్, కాశి-విశారద- ఎం(టన్స్- మొదలగు:పరీక్షలు- ఆంధ్రమునను.రా,ఆంసారస్వత పరీక్షా,క్రమములకును హిందీ పరీక్షలకును- పంచదశక్రవ్యాది పరీక్షలకు ను.మరియు.ఇతర.జ్యోతిష.ము. శిక్షలు మొదలగు విధము మరి అవసర పరిక్రమములను.శిక్షణాసంగము చుచున్నవి. ఇందు ప్రశ్నర్థులకును.మరియునిరదులకు ను. మరియుగోశేర్పాట్లుగానింప బడియున్నవి ఇంక ను ఎం. నుండి విద్యార్థులవరకు అవకాశములకు చేరగోరు విద్యార్థులు, ప్రశంసాపత్రము నొంది, త్వర లో ప్రవేశించగలరు- మాఘము.గ లోగ.తమనా మములు రిజిష్టరునందు చేర్పించు కొనగలరు

పిల్లులధర

పెరుగుచున్నది

ఎలుకలబాధ

సిరిసిల్లా తాలూకా అంతట ఎలుకలబాధ మితి మీరిపోవుచున్నది ఇండ్లలోను,మరెక్కడ ఎలుకలు నిర్భయముగా తిరుగుచు వస్తువులన్ని నాశనముచే యుచున్నవి సిరిసిల్లస్థానికముగాపిల్లులు దొరుకుట లేదు కొందరు రూపాయిపావలాకు ఒకపిల్లిని అమ్ముచున్నారు కొనేవారుహెచ్చుగాఉన్నందున ఇంకాధరలు హెచ్చుఅవకాశముగలదు.

గజలక్ష్మి

సిరిసిల్లతాలూకా అంతటుపరద గజ్జిగోటము విపరీతముగావ్యాపించియున్నది రైతులుత్యవసాయ పనులు చేసుకోకుండ బాధపడుచున్నారు ఏమం దులుపెట్టుటాకున్న గ్రామములరైతులకు తోచుట లేదు ప్రతిగ్రామములోసర్కారువైద్యశాలలేకున్న దా! ఆయుర్వేదశాస్త్రులు యునానీహాకీములు తమతమఅనుభవములో సున్నపోక చిటికెలు పత్రి కద్వారాలోకముకు తెలిపినచోప్రజలు బాగుప డుదురు నాటువైద్యులందరిని ప్రార్థించుచదేమన గోలకొండద్వారా చిటికెలు తెలుపగలరు.

ఇట్లు

ఎస్. భూపతిరెడ్డి

---

2 వ పేజి తరువాయి

ను అవలంభించుచున్నారు. ఒక ఉత్తమ స్వచ్ఛంద సేవకులకు శిక్షణ రాజకీయ పరిజ్ఞానము కలుగ జేయుటకు శాస్త్రవ్యవస్థను కల్పించుచున్నాను. అనివుననున్న మార్గ దర్శము కావలెను;

మన పరిస్థితులు ననుసరించి వీలున్నంత వరకు అత్యధిక సంఖ్యలో పూర్తి సమయమును యిచ్చే వర్కర్లనుతయ్యారు చేయవలెను. ఇదివరకున్న వర్కర్ల ఉద్యమమునుండి దూరము కాకుండా చూడ వలెను, రాజకీయ పరిజ్ఞానముతో పాటు ఎన్నుకున్న సమయమిచ్చి పనిచేయుటకు నాయకులు సిద్ధపడవలెను కనీసము పంచవర్ష ప్రణాళిక సిద్ధపరచిన ప్రకారం ఉద్యమాన్ని నడిపించవలెను

వివిధ రంగాలలో జాతీయ భావములతో పని చేయుచున్న వర్కర్లను కేంద్రీకృత మొనర్ప వలెను లేదా వివిధరంగాల లో వర్కర్లను ప్రకటించి కేంద్రీకృత కార్యక్రమము ఏర్పరచ వలెను. పునఃప్రతిష్ఠించే ఆంధ్రమహాసభ సర్వతో ముఖంగా కేంద్రీకృతమొనర్చనిది ఆంధ్రుల సర్వ తోముఖాభివృద్ధి అసాధ్యము సిద్ధించజాలదను ప్రధాన సూత్రమును సర్వకాల సర్వావస్థల యందు దృష్టియందుంచుకొని పని చేయవలయును.

నా ఈసూచనలను నిర్ణయముచేసి సంవత్సర వార్షిక సమావేశముతో కృషి జరిపితే అది రెండు విధాల నష్టములకలిగించవచ్చును, ఒక వైపునజాతీయ శక్తులలో స్తబ్ధత సర్వవ్యాపారము అవకించి రెండవ వైపున అభివృద్ధిని రోధించుకాస్తులు ప్రవేశించుటకు అధికమై ఉద్యమమును పెడమార్గమున పడవేయు టకు అవకాశము కలుగవచ్చును. ఈరెండు జరుగ కుండా ఉండవలెనంటే నేను జేసిన సూచనలు ముఖ్యోద్దేశమనాన్నిగా గ్రహించుటకు కోరుచున్నాను.

జాతీయ సంస్థాపన సందర్భమున దానియొక్క ఉద్దేశమైన కార్యక్రమము పెట్టుకొని కట్టుబడి విధాన పరచేలాని తెలిపినది. నాకా పార్టీవారు నను సభ్యత్వమును కరమించుకొని రంగములో ప్రవేశించినందున ఈ బాధ్యత భారమును వహించ వలసిన తప్పదని మనవి చేయుచున్నాను. నా …రు ఈ బాధ్యతలను పూర్తి చేయునిపుడులో …యుచున్న కార్యక్రమానికి బలహీనత కలిగించిన వారు కాదా అవుతారని తలుస్తాను.

నాతో ప్రకటన వ్యక్తిగతంగా స్వతంత్రంగా చే సిందని నా పార్టీవారును మిత్రకార్యకర్తలను దేశీయులు తలుస్తారని నమ్ముతు ముగించుచు న్నాను.

మం. రామచంద్రరావు

ధూలాభాయి దేశాయిగారు గతవారముఆహ మ్మదునగరు జెయిలులో సర్కారువారిసెలవుతో సర్కారీ అధికారులయొక్కటి మహాప్రాలుగంట నే వుసర్దార్ పటేలు గారితో మాట్లాడివచ్చిరి.వా స దూరమునుండి జవాహర్లాల్ గారినిచూచిరికా నిమాట్లాడలేదు మరెవ్వరినీకలవలేదు.అందరు ఆ రోగ్యంగా యున్నారు. డాక్టర్ పట్టాభి ఘోషుగారు మాత్రమే జబ్బుగా యున్నారు. అనిపత్రికా విలేఖరుని తో చెప్పిరి-

... ...

మడ్డీగారు ఆనేవారు సైన్సాయి మంత్రివర్గలో నికర్కు మంత్రి అతడు ఆహమదు నగరుకు పోరు తున్నారని అంటున్నారు కాంగ్రెసు వారిని జైలు నుండి విడిచేమా చనలు కానరావని అంటున్నా రు రాజకీయ ప్రతిష్టంభన తొలిగించవలెనని జె కాయిగారి సదిగితే అదిదేశానికేయొరుగు అనిఅన్నారు

చందాదారులకు

చందాదార్లు"గోల్కొండ"కార్యాలయానికిజాబులు వ్రాసేటప్పుడు వారికి ఇచ్చే అడ్రసుమీద వుండేనంబర్లు వ్రాయాలి లేనిచో వెంటనే సమాధానము ఇవ్వ జాలము

బిటిషు చందాదార్లఅడ్రసుమీద వుండే తేది వారిచందా అయిపోయే తేదీగాగమనించగోరుచున్నాము.

చందాలు పంపే అప్పుడు మని యార్డరుకూపన్ లో చందాదార్ల పేర్లు మరియునంబరువ్రాయవలసింది గాకోరతూవున్నాము

మేనేజరు

గోలకొండపత్రిక

కొండపత్రిక
Konda Patrika
Monday and Thursday Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions!
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

11—1—1945

ఆంధ్ర సారస్వత పరిషత్తు

సభావిశేషములు

ఒరంగల్లో జరిగిన ని. రా. ఆ. సా. పరిషత్తు యొక్క రెండవదినము సాయంకాలము నచారిత్రక శాఖాసభ శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము గారి అధ్యక్షతలో జరిగెను. ఉపన్యసించిరి శ్రీ దత్తాత్రేయశర్మగారు విద్యాభోధపరిషత్తు కర్తవ్యమును గూర్చి యుపన్యసించిరి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు నవ్యసాహిత్యములో వీరకావ్యముల ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించిరి మరియు శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావుగారు ఒరుగంటి విశేషములను గూర్చి యుపన్యసించిరి మరియు సీతాపతిరావుగారు చక్కని వినోదములను ప్రదర్శించిరి తర్వాత రాత్రికి చలమదుకొండయ్య అను తెలుగువీరుని గాధను తందాన కథగ చెప్పిరి మరియు కాకతీయ కళాసమితి వారు కొన్నిరంగములు ప్రదర్శించిరి మరునాడు ప్రొద్దునవరకు సభ్యులు చిత్తునియమావళిలో మార్పులు చేసి తుది నిర్ణయం చేసిరి ఆ నియమములు ఇంతలో ప్రకటించబడును తర్వాత కొత్తయెన్నికలు జరిగెను మరియు ఒక తీర్మానమును సభ్యులు కావించిరి "సారస్వతసేవ చేయుచున్న ఈ ని. రా. ఆ. సా. పరిషత్తునకు హైదరాబాదు ప్రభుత్వము వారు విరివిగా ద్రవ్య సహాయం చేయవలెను" అను తీర్మానమును అంగీకరించిరి

సాయంత్రము శ్రీ ఇల్లెందుల సీతారామరావు గారి అధ్యక్షతలో విజ్ఞానశాఖా సమావేశము ప్రారంభమయ్యెను శ్రీ ఆదవుమల్ల దత్తాత్రేయశర్మగారు దానికి కార్యదర్శిగారు శ్రీ మామిళ్ల సత్యనారాయణ శాస్త్రిగారు వైశేషిక విజ్ఞానమును గూర్చి శ్రీ ఒద్దిరాజు వేంకటరామారావుగారు కాంతసమరశాఖలో రసాయనశాస్త్రమును గూర్చి శ్రీ పాములపర్తి సదాశివరావుగారు భారతీయ కళాదృష్టినిగూర్చి యుపన్యసించిరి

సాయంత్రము ౭. ౩౦ నుంచి తుది సమావేశము జరిగెను స్త్రీల పాటలలో జాతి జీవనముపై శ్రీ బి. విశ్వనాథంగారు సారస్వతావినోదమును గూర్చి శ్రీ కోటిలింగంగారు శ్రీ శాస్త్రోజి నారాయణరావుగారు ఆంధ్రుని దగ్గరను గూర్చి వ్రాసిన పాటను పాడించిరి తర్వాత శ్రీ చకంటి భాస్కరలింగ శాస్త్రిగారు శివకవులను గూర్చి యుపన్యసించిరి శ్రీ రావాడ సత్యనారాయణగారు విశ్వరచన అనుపైన్సు విజ్ఞానమును గూర్చి అందరికిన్ని అర్థమగునట్లుగా ఉపన్యసించిరి అధ్యక్షుల ముగింపు పలుకులతో ధన్యవాదాలతో సభ ముగిసెను రాత్రి బొబ్బిలికథను జంగంకథ వారు చెప్పిరి

పరిషత్తునకు శుభ్రోకులు పూర్వాశ్రమములో శ్రీ పండిత చిలుకమర్తి వీరభద్రశర్మగారును ఇప్పుడు శ్రీ జగద్గురు వీరభద్ర శివాచార్యులుగారును ఆయన గురువులవారు ఈ గ్రంథము శ్రీ సందేశ మంపిరి

—

శ్రీయుత దేవులపాటి రామ భద్రయ్య గారు సోమవారం సాయంకాలము కృ. దే. భా. నిలయములో శ్రీకృష్ణుని గార్హస్థ్య జీవితమును గూర్చి యుపన్యసించిరి శ్రీకృష్ణునిగూర్చి వ్రాసిన పురాణాలలో పరస్పరంగా చాలా వ్యత్యాసాలున్నవని చెప్పను చాలాభాగాలు ప్రక్షిప్తము అని నిరూపించిరి శ్రీకృష్ణునికి ౧౬౦౦౦ స్త్రీల సంబంధము కల్లయని తెలిపిరి వారికి ఎనిమిది భార్యలని [illegible] పురాణాలలో వ్రాసి అందకొన్ని అబద్ధమనియు ఎనిమిది భార్యలుండినట్లు [illegible] తెలిపిరి శ్రీ వయ్యగారు వివిధ పురాణాలలో నుంచి పరిశోధనను చేసినారు వారొక విమర్శక గ్రంథమును వ్రాయుచున్నారు- అందలి యొక ప్రకరణమును పునస్కరించుకొని సభలో నుపన్యసించిరి ఈసభకు విజ్ఞానవర్ధనీ పరిషత్తు వారు ఏర్పాటుచేసియుండిరి

—

మనయాద్రు బవలన! ఈమహా
పరిషత్తుజరుగుచట జరిగె
"జేజే" ధ్వనులచేయుచూ, ఆంధ్రపరి
షత్సభా సమ్ముఖమునకూ
ఆంధ్ర సారస్వతంబు, అభివృద్ధి
అగుటకై "జే" కొట్టుచూ
ఆంధ్రభాషామాతకు అభినంద
నముల "జేజే" పాడుతూ!!

—

రెడ్డిహాస్టలు రజతోత్సవమునకు

—

శ్రీయుత జి. హనుమంతరెడ్డి బి.ఎ మోరు తాడుగారు ప్రోగుచేసి తెచ్చి యిచ్చిన విరాళములు:-

౧౦౧ శ్రీయుత కె. ఆర్. రాజరెడ్డిగారు కామారెడ్డి
౧౦౧ „ రాజరెడ్డిగారు పెర్కిటు తా॥ఆర్మూరు
౨౫ జె.పి. నారాయణగారు కామారెడ్డి
౧౦౧ రుక్మారెడ్డిగారు కామారెడ్డి
౨౫ గంగారెడ్డిగారు గ్రామంకొత్తూరు తా॥ ఆర్మూరు
౨౫ నారాయణరెడ్డిగారు రాములుగారు
౨౫ హనుమంతరెడ్డిగారు మునిపల్లె తా॥ఆర్మూరు
౨౦౦ అబీజనాబు సేటు సయ్యదు హుసేనుగారు మోర్తాడు
౩ శ్రీయుత లక్ష్మయ్యగారు కామారెడ్డి

—

౬౦౫ మొత్తము విరాళములు

శ్రీయుత జి హనుమంతరెడ్డిబిఎగారు హాస్టలు విద్యార్థి అభిమానముతో విరాళముల ప్రోగుజేసి తెచ్చిఇతరవిద్యార్థులకు మార్గదర్శులయ్యెనందుకు వీరి ప్రశంశించుచున్నారు

ఆర్ దామోదరరెడ్డి

—

సిరిసిల్లా

—

తేదీవనూ॥

సిరిసిల్లా తాలూకాలో (౧౨౦)గ్రామములుగలవు ఈతాలూకాలో రెండుచోట్ల సిరిసిల్లా గంభీరావుపేటలో గోదాములుగలవు సిరిసిల్లాగోదాములో ఇరువదిగ్రామముల రైతులు వడ్లుగోదాములోపెట్టిరి కొందిగ్రామముల రైతులు మాత్రము జొన్నలు తెచ్చిరి. రెండుగ్రామాల రైతులు మొక్కజొన్నలు తెచ్చిరి గోదాములోకి తమ కృషిని తెచ్చిపెట్టినప్పటికిని మూడుసేర్లుల ధరముగా తీసుకొనుచున్నవి కారణమడిగిన ప్రభుత్వమువారి యాజ్ఞ ఇట్లున్నదనుచున్నారు పాత జొన్నలు నాలుగువేలబస్తాలకు పైగాకిటముపాలగుచున్నవి అవశ్యకంగా కొందిప్రజలు పారుచున్నది అప్పటిగుచ్చోటచేక్రొత్త ధాన్యమును సేకరించుచున్నారు [illegible] రైతులీధాన్యాదులను [illegible] తిరిగిఇచ్చేధాన్యము రైతులపాలకను గానకీటముకన్నధాన్యము అనారోగ్యకరము అదియును గాక! మూడులమడ (౨౪మైళ్లు) నుంచిపిరిపి [illegible] సిరిసిల్లాతాలూకాలోని గ్రామములతోవలు అధ్వాన్నముగానున్నవి ఒక మైలుపొడవు మానేరునది ఇసుక [illegible] వాగులు వంకలు మిట్టలు గుట్టలు బోరులు రాళ్లు రప్పలు సీసర బురద బురుగులు చెట్టు చుట్టు ప్రతిపెద్ద గ్రామములో గోదాము ఏర్పాటు చేయవలయునని సిరిసిల్ల అహారకమిటీ సభ్యులందరు కోరియుండిరి, ప్రభుత్వమువారు గూడ ఇష్టితలించినట్లు హైద్రాబాదుసమాచారములో చదివితిమి కానిసిరిసిల్లలో ఏమేర్పాటులేదు రైతులతో మాటలు కొండవీటలు అలసిల్ల వదలినవారు [illegible] సిరిసిల్లలోపడియుండుట నష్టదాయకము గాదా? ఇదేజొన్నలు రైతులు. [illegible] రూపాయికి! చివరకు అర్థరూపాయికి యిత్తమందురు [illegible] వత్సరము ఇట్లే చేసినగూడాను పైలాకము [illegible] ప్రభుత్వమువారు రైతులపాలకాగ్యమును [illegible] జేయుదుగాక,

ఎస్. భూపతిరెడ్డి

—

గీతాపరీక్షార్థులకు బహుమాన సమారంభము

—

౧౪-౧-౪౫ సాయంకాలము ౫-౩౦ శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో డా జయంతి సంగయ్య గారి యాధ్యక్ష్యమున పైసమారంభము జరుగును శ్రీరంగ విశ్వనాథ శాస్త్రిగారు గీతాసందేశముపై తెలుగులో ఉపన్యసింతురు శ్రీ [illegible] గారు హిందీలో మాట్లాడుదురు [illegible] శాస్త్రిగారు తెలుగులోమాట్లాడుదురు, [illegible] గారి కరకమలములతో ఆయన [illegible] ౬౦ గీతాపుస్తకములు బహుమానము యోగ్యతాపత్ర ప్రధానమును చేయబడును.

—

ప్రకటన

—

సమస్తజనులకు యిందు మూలముగ తెలియ చేయుట యేమనగ జనగామ తాలూకా మ॥చీటకోడూరు గ్రామములో నా మామయగు కొత్త మల్లారెడ్డి వ॥కిష్టారెడ్డి (౭౫)సాలుగారి కొమారుడగు నర్సిరెడ్డిని నాకు వివహాము చేసి సుమారు ౧౩ సంవత్సరములయ్యెను. తదుపరి సుమారు (౫) సంవత్సరము లక్రితం గతించినారు అనంతరం నాకుమారుడు అగు కిష్టారెడ్డి వ॥ (౮)సంగలవాడుకూడ నాలూమాసముల క్రిందట చనిపోయినాడు నామామయగు మల్లారెడ్డి ఖాతా నం ౧౮౯బడునీయతులుచుకొని నన్ను పోషింపక చిరాస్తిబర్బాదుచేస్తు చరాస్తియగు భూములు విక్రయించ దలచుకొన్నాడు సదరు నామామయగు మల్లారెడ్డి గారి భూములు ఖరీదు చేయవద్దు ఏఋణము యివ్వకూడదు యిచ్చువర్పుకు సదరు భూముల పైన ఏచిరాస్తిపైన యేమి భాధ్యతవుండదు జిమ్మెదారి వారికే వుండగలదు.

గమనిక తనవక్కని పొట్టకై ౮ నా గండ్లమొడ్లు ౧౦ అర్రులు ౪౦ గొర్లు సం॥కు వు (౨౦) వడ్లు వు (౪) సజ్జలు జొన్నలవ వు (౪) యితరధాన్యము ఫలించినప్పటికి నాజీవితము వృధా చేయటానికి భూములను విక్రయించి లేక ఋణము పాలు చేయయుద్యుక్తుడు అయ్యెనాడు. విక్రయములేక ఋణము చేసి భూములు వగైరా [illegible] ముంతఖిలు చేయకుండయీగ్రామముకు సంబంధించినమహాకసూ [illegible] పెట్టుకోబడినది.

ఇట్లు
కొత్త రమణమ్మ జ నర్సిరెడ్డి
మౌ॥ చీటకోడూరు
తా జనగాము

—